GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assessments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
# క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
## తెలంగాణ జిల్లాలు
బుధవారం 17-9-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



# స్కూల్ గేమ్స్‌పై నిర్లక్ష్యమేల?!

- ఇంకా ప్రారంభం కాని ఎస్‌జీఎఫ్ఐ క్రీడా పోటీల నిర్వహణ
- కానరాని సన్నద్ధత.. అటకెక్కిన తొలి షెడ్యూల్..
- ఎట్టకేలకు ఎస్‌జీఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీల నియామకం
- మొదలుకాని మండల ఎస్‌జీఎఫ్ సెక్రెటరీల నియామకం
- తాజా షెడ్యూల్‌కు మోక్షమెప్పుడు?



**వరంగల్, (క్రైమ్ మిర్రర్):** స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌జీఎఫ్ఐ) క్రీడా పోటీల నిర్వహణలో జాప్యం జరుగుతోంది. ఎస్‌జీఎఫ్ఐ తొలుత ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఆగస్టు మొదటి, రెండో వారంలో మండలస్థాయి టోర్నమెంట్లు పూర్తి కావాలి. మూడో వారంలో జోనల్ (అంతర్‌మండల) టోర్నమెంట్స్‌తో పాటు జిల్లా టీమ్‌ల ఎంపిక జరగాలి. సెప్టెంబర్ 2వవారంలో జిల్లా స్పోర్ట్స్ జోన్ టోర్నమెంట్స్‌తో పాటు ఎంపికలు, నాలుగోవారంలో రాష్ట్ర స్థాయి జిల్లా స్పోర్ట్స్ జోన్స్ టోర్నమెంట్‌తో పాటు ఎంపికలు జరగాలి. రాష్ట్రస్థాయి టీమ్‌ల ఎంపికలో పది ఉమ్మడి జిల్లాల స్పోర్ట్స్ జోన్స్

2లో

# ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైంది

## ఎంపిడిఓ యుగంధర్ రెడ్డి

- విలువలతో కూడిన విద్యనందించాలి
- విద్యాధికారి తలమల్ల మల్లేశం

2లో



# జిల్లా పోలీస్ అధికారుల సేవలు భేష్..

- గంజాయి రహిత జిల్లాగా మార్చడానికి ప్రజల సహకరించాలి..
- ప్రతి ఫిర్యాదు పై స్పందిస్తూ వారితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలి..
- చన్ గోముల్ రాణా ఆకస్మిత తనిఖీ చేసిన చార్మినార్ జోన్ - 6 డిఐజీ తఫ్సీర్ ఇక్బాల్..
- గౌరవ వందనం చేసి పూల బొకేతో ఆహ్వానించిన పోలీసులు..
- అ సాంఘిక కార్యకలాపాలు నిరోధించే విషయంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు..
- పోలీసులకు సూచించిన చార్మినార్ జోన్ - 6 డిఐజీ తఫ్సీర్ ఇక్బాల్..

7లో





# సికింద్రాబాద్‌లో భారీగా గంజాయి స్వాధీనం..

**ఏపీ మహిళా అరెస్ట్**

హైదరాబాద్ : సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో భారీగా గంజాయి పట్టుబడింది. గంజాయిని తరలిస్తున్న ఏపీ మహిళను జీఆర్పీ, ఆర్పీఎఫ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన గంజాయి విలువ రూ. 3.94 లక్షలు ఉంటుందన్నారు. వివరాల్లోకి వెళ్తే.. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో సోమవారం జీఆర్పీ, ఆర్పీఎఫ్ పోలీసులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. షోలాపూర్ వెళ్తున్న కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లో భారీగా గంజాయి పట్టుబడింది. గంజాయి తరలిస్తున్న ఇద్దరిలో ఒకరు పట్టుబడగా, మరొకరు పరారీ అయ్యారు. పట్టుబడిన మహిళను ఏపీ అల్లూరి సీతారామరాజు జిల్లాలోని పాడేరుకు చెందిన బీ లక్ష్మి(40) గా పోలీసులు గుర్తించారు. ఆమె వద్ద నుంచి 7.9 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని, దాని విలువ రూ. 3.94 లక్షలు ఉంటుందని తెలిపారు పోలీసులు. పరారైన వ్యక్తిని షోలాపూర్‌కు చెందిన బోన్యాగా గుర్తించారు. అతన్ని కూడా త్వరలోనే పట్టుకుంటామని, గతంలో అతనిపై గంజాయి కేసులు నమోదు అయ్యాయని తెలిపారు. అయితే గంజాయి తరలించినప్పుడల్లా లక్ష్మికి రూ. 3 వేలు బోన్యా ఇచ్చేవాడని పోలీసుల విచారణలో తేలింది. షోలాపూర్‌లో బోన్యా గంజాయిని విక్రయిస్తూ జీవితం కొనసాగిస్తున్నట్లు తేలింది.

## రోడ్డు విస్తరణ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలి: జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్

**హైదరాబాద్, సెప్టెంబర్ 16:** 2025: లింగంపల్లి చౌరస్తా నుంచి అమీన్ పూర్ మీదుగా సుల్తాన్ పూర్ రింగ్ రోడ్ ఎగ్జిట్ వరకు రోడ్డు విస్తరణ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వీ. కర్ణన్ ఇంజనీర్లను ఆదేశించారు. మంగళవారం రెండు నెలల క్రితం ప్రారంభించిన లింగంపల్లి ,అమీన్ పూర్, సుల్తాన్ పూర్ రోడ్డు విస్తరణ పనులను కమిషనర్ ఆర్ వి కర్ణన్, మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు తో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. నాలాపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టి హైవేకు కనెక్ట్ చేస్తే ప్రయాణికులకు సౌలభ్యంగా ఉంటుందని ఎంపీ రఘునందన్ రావు కమిషనర్ ను కోరారు. సానుకూలంగా స్పందించిన కమిషనర్ వెంటనే అధికారులు ఆ దిశగా కార్యాచరణ ప్రారంభించాలని సూచించారు. ఈ రహదారి నిర్మాణం పూర్తయితే అమీన్ పూర్, సుల్తాన్ పూర్, బొల్లారం ప్రజలతో పాటు శేరిలింగంపల్లి వాసులకు కూడా రింగ్ రోడ్ ప్రయాణం మరింత సులభతరం కానుంది. పర్యటనలో కమిషనర్ వెంట శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ బోర్కడే హేమంత్ సహదేవ్ రావు, చీఫ్ ఇంజనీర్ ( ప్రాజెక్ట్స్)భాస్కర్ రెడ్డి , తదితరులు ఉన్నారు.

# స్కూల్ గేమ్స్‌పై నిర్లక్ష్యమేల?!

క్రీడాకారులు పాల్గొంటారు. ఇవి అక్టోబర్ మొదటి వారంలో జరగాలి. గత జూన్ 27న పాఠశాల విద్యా కమిషనర్ నవీన్ నికోలస్ ప్రకటించిన ఈ షెడ్యూల్ రాష్ట్రస్థాయిలో, జిల్లాల స్థాయిలో ఎస్‌జీఎఫ్‌జీ సెక్రెటరీల నియామకం జరగకపోవడంతో అటకెక్కింది. వాస్తవంగా ఎస్‌జీఎఫ్ సెక్రెటరీల కాలపరిమితి రెండేళ్లు. ఈ యేడు మార్చినెలాఖరుతోనే ముగిసింది. ఆ వెంటనే ఏప్రిల్, లేదా మే నెలలో కొత్తవారి నియామకాల ప్రక్రియ పూర్తికావాలి. కానీ వీటిని ఆగస్టు వరకు నానబెట్టారు. 2025-26 సంవత్సరానికి ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీల నిర్వహణకు షెడ్యూల్ జారీ అయినా కదలిక లేదు. ఆయా జిల్లాల స్థాయిలో ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీల నిర్వహణ బాధ్యత సెక్రెటరీలది. వారే లేకపోవడంతో జూన్‌లో జారీ అయిన షెడ్యూల్ బుట్టదాఖలైంది. 5 నెలల తర్వాత ఎట్టకేలకు ఇటీవల నాలుగు జిల్లాలు హనుమకొండ, వరంగల్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలకు కొత్తగా ఎస్‌జీఎఫ్ సెక్రెటరీల నియామకం జరిగింది. మిగతా రెండు జిల్లాలు మహబూబాబాద్, ములుగు జిల్లాలకు ప్రస్తుతం ఉన్న సెక్రెటరీల కాలపరిమితి ఇంకో యేడు ఉండడంతో వారే కొనసాగుతున్నారు. హనుమకొండ జిల్లాకు కాజీపేట మండలం తరాలపల్లి హైస్కూల్ పీడీ వెలిశెట్టి ప్రశాంత్ కుమార్, వరంగల్ జిల్లాకు సారంగపాణి, జనగామ జిల్లాకు జనగామ జిల్లా పరిషత్ బాలికల పాఠశాల పీడీ ఆడెపు శ్రీనివాస్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు జయపాల్ నియమితులయ్యారు. మహబూబాబాద్ జిల్లాకు నెల్లికుదురు మండలం మునిగలవీడు ఉన్నత పాఠశాల పీడీ గండి సత్యనారాయణ, ములుగు జిల్లాకు వెంకటాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పీడీ బలుగు వేణు కొనసాగుతున్నారు.ఏజిల్లాతో పాటు మండల స్థాయిలో క్రీడా పోటీల నిర్వహణకు ప్రతి మండలానికి ఒక ఎస్‌జీఎఫ్ సెక్రెటరీ ఉంటారు. ఉమ్మడి జిల్లాలోని 75 మండలాలకు ఒక్కొక్కరు చొప్పున నియామకం కావాల్సి ఉంది. ఈ ప్రక్రియ ఇంకా మొదలే కాలేదు. వీరి నియామకాలు పూర్తయితే తప్ప తొలుత మండల స్థాయిలో ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలు నిర్వహించే అవకాశం లేదు. కాగా, అండర్-19 (ఇంటర్మీడియట్ విద్య) విద్యార్థుల ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీల నిర్వహణకు ఉమ్మడి జిల్లా అంతటికీ ఒక్కరే ఎస్‌జీఎఫ్ సెక్రెటరీ ఉంటారు. ఉమ్మడి జిల్లా అండర్-19 కళాశాలల ఆర్గనైజింగ్ సెక్రెటరీగా వెలిశెట్టి ప్రశాంత్ కుమారే నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం డీఈవో వాసంతి ఉత్తర్వులను జారీ చేశారు. రాష్ట్ర స్థాయిలో ఎస్‌జీఎఫ్ సెక్రెటరీ పోస్టు ఇటీవలే భర్తీ అయింది. ఐఏఎస్ అధికారిణి ఉషారాణి నియమితులయ్యారు. ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీల నిర్వహణకు కొత్త షెడ్యూల్ ఇంకా ఖరారు కాలేదు. జిల్లా ఎస్‌జీఎఫ్ సెక్రెటరీలతో జరిగే సమావేశంలో దీనిని ఖరారు చేస్తారు. క్రీడా పోటీల నిర్వహణపై ఇటీవల జూమ్ సమావేశం మాత్రమే జరిగింది.. కానీ పూర్తిస్థాయి సన్నాహక సమావేశం జరగక పోవడంతో తాజా షెడ్యూల్ ఖరారులో జాప్యం జరుగుతోంది. సెప్టెంబర్ 2వ తేదీన హైదరాబాద్‌లో ఎస్‌జీఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీతో జిల్లా ఎస్‌జీఎఫ్ సెక్రెటరీల సమావేశం జరగనున్నట్టు తెలుస్తోంది. ఇందులో షెడ్యూల్ ఖరారైతే తప్ప.. ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలు ప్రారంభం కావు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 5800కుపైగా ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. వీటితో పాటు 250కిపైగా కేజీబీవీలు, గురుకులాలు, ప్రభుత్వ జూనియర్ కాలేజీలు ఉన్నాయి. వీటిలో పాఠశాల స్థాయిలో చదువుతున్న విద్యార్థులు అండర్ -14, అండర్ -17 విభాగంలో, ఇంటర్ విద్యార్థులు అండర్-19 విభాగంలో బాల బాలికలకు వేర్వేరుగా వాలీబాల్, ఖోఖో, కబడ్డీ పోటీలు నిర్వహిస్తారు. వీటితో పాటు అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, చదరంగం, టెన్నిస్, బాస్కెట్‌బాల్ తదితర క్రీడల్లో కూడా పోటీలు జరుగుతాయి. ఇక్కడ ప్రతిభ చాటిన విద్యార్థులు జాతీయ స్థాయి వరకు రాణించేందుకు అవకాశం ఉంటుంది. ఏ ఏ క్రీడలు ఎక్కడ నిర్వహించాలి? మండల స్థాయిలో ఎవరికి బాధ్యతలు అప్పగించాలి.

# మైనార్టీలకు అండగా సూర్యచంద్రుల్లా మీ వెంటే..!



**షాద్ నగర్ :** సూర్యచంద్రుల్లా నిత్యం మీ వెంటే ఉంటామని ముస్లిం మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం సహకారంతో కట్టుబడి ఉంటామని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే, చౌలపల్లి ప్రతాప్ రెడ్డిలు అన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ పరిధిలోని కొత్తూరు మండలం హజరత్ జహంగీర్ పీర్ దర్గాలో హజరత్ మహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం మిలాద్ ఉన్ నబి జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా స్థానికులు దర్గావాసులు తదితరులు మిలాద్ ఉన్ నబీ వేడుకల ఉత్సవాలు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి తోపాటు కొత్తూరు మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ మైనార్టీ నేత మహమ్మద్ ఇబ్రహీం తదితరులు హాజరయ్యారు. అనంతరం జహంగీర్ బురాన్ బాబాలకు దట్టీలతో మొక్కులు చెల్లించారు. సూర్యచంద్రులు ఉన్నట్లుగానే ముస్లిం మైనార్టీ సోదరులకు ఎల్లవేళలా అండగా ఉంటామని మైనార్టీల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఈ సందర్భంగా వారు అన్నారు. మిలాద్ ఉన్ నబీ పురస్కరించుకొని మహా తాత్వికవేత్త సామాజికవేత్త ముస్లిం సమాజ నిర్మాణవేత్త మహమ్మద్ ప్రవక్త నడిపించిన మార్గంలో ప్రతి ఒక్కరు నడిస్తే సమాజం బాగుపడుతుందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. అనంతరం వారిని ఘనంగా సన్మానించారు. భక్తులకు పెద్ద ఎత్తున అన్నదానం కార్యక్రమాన్ని చేపట్టారు.

# శివన్న గూడెం రిజర్వాయర్ డిస్ట్రిబ్యూటరీ నెట్వర్క్ పై సర్వే చేసి డిపిఆర్ సిద్ధం చేయండి

- శివన్న గూడెం కి నిరంధించే ఎదుళ్ల రిజర్వాయర్ వద్ద ఎఫ్ ఎస్ ఎల్ (ఫుల్ లెవెల్ సప్లై) పెంచకుండా కిందికి ఉండేలా చూడండి
- నారాయణపూర్ చౌటుప్పల్ మండలాలతోపాటు మల్కాపురం ఇండస్ట్రియల్ పార్క్ కి త్రాగునీటి కోసం శాశ్వత పరిష్కారం
- చౌటుప్పల్ మండల సాగునీటి కోసం చిన్న మూసి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు వెంటనే మొదలు పెట్టాలి
- శివన్న గూడెం రిజర్వాయర్ పనుల సమీక్షలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 16(క్రైమ్ మిర్రర్):** మునుగోడు నియోజకవర్గం లోని మర్రిగూడ మండలం శివన్నగూడ రిజర్వాయర్ పనులపై సంబంధిత ఇరిగేషన్ శాఖ అధికారులు, రిటైర్డ్ ఇంజనీర్ల ఫోరం సభ్యులతో హైదరాబాదులోని తన నివాసంలో సమీక్ష సమావేశం నిర్వహించారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ... శివన్న గూడెం రిజర్వాయర్ పనులు 80 శాతం పూర్తయినప్పటికీ రిజర్వాయర్ కింద డిస్టిబ్యూషన్ నెట్వర్కు పనులు మొదలుకాలేదని వెంటనే రిజర్వాయర్ కింద డిస్ట్రిబ్యూషన్ నెట్వర్క్ పై సర్వే చేసి డిపిఆర్ సిద్ధం చేయాలన్నారు...శివన్న గూడెం రిజర్వాయర్ ని నిర్మిస్తున్నప్పటికీ ఆ రిజర్వాయర్ లోకి ఎక్కడినుండి నీటిని తరలించాలని ఆలోచన గత ప్రభుత్వం చేయలేదని గుర్తు చేశారు... తాను చొరవ తీసుకొని సంబంధిత మంత్రి, నీటి పారుదల శాఖ ఉన్నత స్థాయి అధికారుల తో చర్చించి మహబూబ్నగర్ జిల్లాలోని ఎదుల్ల రిజర్వాయర్ నుండి శివన్నగూడ రిజర్వాయర్ కు నీటిని తరలించేలా 1800 కోట్ల రూపాయలతో పరిపాలన అనుమతులు తీసుకొచ్చామన్నారు... ఎదుల్ల రిజర్వాయర్ నుండి శివన్నగూడెం రిజర్వాయర్కు నీటిని తరలించే పాయింట్ వద్ద ఎఫ్ ఎస్ ఎల్ (ఫుల్ సప్లై లెవెల్, పూర్తి సరఫరా స్థాయి) 437.375 గా నిర్ధారించగా.. అక్కడి ఇంజనీర్లు దానిని 440 ఎఫ్ ఎస్ ఎల్ గా ఉండాలని పట్టుబడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా.. ఎట్టి పరిస్థితుల్లో 440 ఎఫ్ ఎస్ ఎల్ కి ఒప్పుకునేది లేదని, నిర్ణయించిన 437 ఎఫ్ఎస్ఎల్ నుండే నీటిని తరలించేలా చర్యలు తీసుకువాలని అధికారులను ఆదేశించారు అవసరమైతే నేను ప్రభుత్వంతో మాట్లాడతానని తెలిపారు..నియోజకవర్గంలోని నారాయణపూర్ చౌటుప్పల్ మండలం ప్రజల తాగునీటితో అవసరాలతో పాటు మల్కాపురంలో తెలంగాణ రాష్ట్ర మౌలిక సదుపాయాల సంస్థ( టిజిఐఐసి ) ఏర్పాటుచేసిన పారిశ్రామిక



పార్కు కూడా తాగునీటిని అందించేలా శాశ్వత పరిష్కారం కోసం ఇప్పటికే శివన్న గూడెం రిజర్వాయర్ నుండి తాగునీరు అందించడానికి సుమారు 1200 కోట్ల రూపాయలతో ప్రణాళికలు సిద్ధం చేశారు.. ఆ పనుల పురోగతిపై చర్చించారు.. వర్షాకాలంలో మూసీ నదిలోకి వృధాగా వెళుతున్న జలాలను ఒడిసిపట్టి వాటిని చౌటుప్పల్ మండల సాగునీటి అవసరాల కోసం వాడుకోవడానికి చిన్న మూసి నుండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనుల కోసం సర్వే చేసి డిపిఆర్ సిద్ధం చేయాలన్నారు. చిన్న మూసి వాగు నుండి మూసి నదిలోకి వృధాగా వెళ్తున్న వర్షపు నీరును లిఫ్ట్ చేసినట్లయితే చౌటుప్పల్ మండలం లోని కొన్ని గ్రామాలు సస్యశ్యామలమయ్యే అవకాశం ఉందని రిటైర్డ్ ఇంజనీర్లు ఫోరం సభ్యులు ఎమ్మెల్యే కి తెలపడంతో వెంటనే పనులు మొదలు పెట్టాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో మాల్ ఎస్ ఈ. శ్రీనివాసరెడ్డి, మర్రిగూడెం ఈ ఈ రాములు, చండూరు డి ఈ కాశీం లతో పాటు తెలంగాణ రిటైర్డ్ ఇంజనీర్ల ఫోరం సభ్యులు శ్యాం ప్రసాద్ రెడ్డి, సత్తిరెడ్డి ఇంద్రసేనారెడ్డి లు పాల్గొన్నారు...

# హాస్టల్ వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- పి డి ఎస్ యూ విద్యార్థి సంఘం డిమాండ్

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కల్వకుర్తి గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని పి డి ఎస్ యూ విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న వర్కర్లు చేపట్టిన సమ్మెకు మంగళవారం పిడిఎస్యు విద్యార్థి సంఘం నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గిరిజన ఆశ్రమ పాఠశాలలు హాస్టల్ వర్కర్లకు 8 నెలల నుంచి పెండింగ్లో ఉన్న జీతాలు ఇవ్వాలని, వర్కర్లను పర్మినెంట్ చేయాలని, జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వర్కర్లు చేసే ఏ పోరాటానికైనా పిడిఎస్యు విద్యార్థి సంఘం మద్దతు ఉంటుందని తెలిపారు.




# ఈఎల్వి భాస్కరన్నా ఫౌండేషన్ ఆధ్వర్యంలో

- పానుగంటి క్రాంతి కుటుంబానికి నిత్యవసరం సరుకులు పంపిణీ



**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 16(క్రైమ్ మిర్రర్):**యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల పుట్టపాక గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు పానుగంటి క్రాంతి మృతికి సంతాపం తెలియజేస్తూ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఈఎల్వి భాస్కరన్నా ఫౌండేషన్ ద్వారా ఇరుగు దిండ్ల ఆశోక్ చేతుల మీదుగా వారికి 75 కేజీల బియ్యం ఐదు కేజీల నూనె అందజేయడం జరిగింది . ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో కానీ, నియోజకవర్గంలో కానీ పేదవారికి ఆపద ఉంది అంటే అక్కడ ఈఎల్వి భాస్కరన్న ఫౌండేషన్ కచ్చితంగా ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఈ ఎల్వి ఫౌండేషన్ సభ్యులు బండమీది కిరణ్ కుమార్, బండమీది రాజు,ఈదుల రాకేష్, శంకర్,సునీల్, భాస్కర్ పరశురాం తదితరులు పాల్గొన్నారు.



# సమీకృత రిజిస్ట్రేషన్ కార్యాలయాలన్నీ మల్కాజిగిరి ప్రభుత్వ భూమిలోనే నిర్మించాలి

**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి:** నేరెడ్ మేట్, మల్కాజిగిరి ప్రాంతానికి చెందిన ప్రజలందరూ కల్సికట్టుగా మేడ్చల్ జిల్లా కలెక్టర్, జిల్లా, కమీషనర్ అండ్ ఐ జి స్టాంప్స్ మరియు రిజిస్ట్రేషన్, జిల్లా రిజిస్ట్రార్ (స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్) శాఖ, మేడ్చల్ - మల్కాజ్గిరి జిల్లా మరియు మల్కాజ్గిరి సబ్ రిజిస్ట్రార్కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్కాజ్గిరి మండల పరిధిలోని ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 278లో ఉన్న మల్కాజ్గిరి సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని సమీకృత రిజిస్ట్రేషన్ కార్యాలయం పేరుతో బోడుప్పల్ కీ తరలించాలన్నా నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వంతో పాటు పై అధికారులు వెంటనే వెనక్కు తీసుకోవాలని అన్నారు. మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కీ కేంద్ర బిందువు మల్కాజ్గిరి, మరోముఖ్య విషయం ఏమనగా మల్కాజ్గిరి సబ్ రిజిస్టర్ కార్యాలయం ప్రక్కనే ప్రభుత్వ భూమి సర్వే నంబర్:278లో దాదాపు రెండు ఎకరాల కాళీ స్థలం ఎన్నో ఏండ్ల నుంచి నిరుపయోగంగా ఉన్నదాంట్లో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాకు కేంద్రం అయిన మల్కాజ్గిరిలోనే జిల్లా సమీకృత రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమం లో పూలపల్లి సుందర్ యాదవ్, పొనగంటి హరి, కుట్టి శ్రీనివాస్ యాదవ్, బులెట్ శ్రీనివాస్, సాయి నరేశ్, సానాది శంకర్, చేకొండ నరేష్ బాబు, ప్రశాంత్, సౌల్ల శ్రీనివాస్, ఐలయ్య, వడ్డీ రాకేష్ పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై కేసులంటే... పత్రికా స్వచ్ఛను కాలరాయడమే

- టీఎస్ఎస్ డబ్ల్యూజేప రాష్ట్ర అధ్యక్షులు కాదేపురం గంగన్న



**బాన్సువాడ క్రైమ్ మిర్రర్:** తెలంగాణ ప్రభుత్వం జర్నలిస్టులపై అక్రమ కేసులు బనాయించడమంటే పత్రికా స్వేచ్ఛను కాలరాయడమేనని తెలంగాణ ఎస్సీ,ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కాదేపురం గంగన్న అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం రాక మునుపు జర్నలిస్ట్ లకు చాలా ప్రాముఖ్యత ఉండేదని,తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తరువాత జర్నలిస్ట్ లపై ప్రభుత్వాలు కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నాయని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అధికారంలోకి వచ్చి జర్నలిస్ట్ లకు అన్యాయం చేస్తోందని అన్నారు.రాష్ట్రంలోని ఖమ్మం జిల్లా టీ న్యూస్ బ్యూరో సాంబశివరావుపై అక్రమ కేసులు నమోదు చేసినందుకు తమ అసోసియేషన్ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రభుత్వం ఈ విషయంలో పునరాలోచన చేయకుంటే రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలను చేపడతామని అయన హెచ్చరించారు.



## అంగన్వాడి టీచర్లకు ఈసీసీఈ కార్యక్రమంపై శిక్షణ

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** అంగన్వాడి కేంద్రాల్లో పోషణతో పాటు చదువు కూడా చెప్పడం జరుగుతుందని.. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పోషన్ బి.. పడాయి బి.. కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి టీచర్లకు కల్వకుర్తి పట్టణంలోని ఎంపీడీవో సమావేశం మందిరంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ భాగ్యమ్మ ఆధ్వర్యంలో ఈసీసీఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు సరైన పోషకాలతో కూడిన ఆహారంతో పాటు వారికి అర్థమయ్యే రీతిలో చదువు చెప్పే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు ప్రీస్కూలింగ్ నిర్వహణపై అంగన్వాడీ టీచర్లకు పలు సూచనలు చేశారు కార్యక్రమంలో సూపర్వైజర్లు వనజ, జ్యోతి, రషీద, అరుణ, శంకర్, వెంకట్, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఈ గ్రామంలో ఉండేది ఒకే ఒక్కడు...!



**గట్టుప్పల, క్రైమ్ మిర్రర్:** నల్గొండ జిల్లా గట్టుప్పల గ్రామంలో ఓ విచిత్రమైన పరిస్థితి ఉంది. జాతి రత్నాలు సినిమాలో హీరో ఫ్రెండ్ ఓ అపార్ట్మెంట్లో పని చేస్తాడు.... హీరో అక్కడికి వెళ్ళినప్పుడు అతను ఒక డైలాగ్ చెప్తాడు ఈ అపార్ట్మెంట్లో ఉండేటోళ్లు ఎవ్వరూ ఇక్కడ ఉండరు అని.... సేమ్ సీను ఈ గట్టుప్పల గ్రామంలో కూడా కనబడుతుంది. గ్రామంలో చెప్పుకోబడే ముఖ్య నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు దాదాపుగా ఎవరు కూడా స్థానికంగా ఉండరు. వ్యాపారాలు, వ్యవహారాలరీత్యా దాదాపుగా అంతా హైదరాబాదులోనే ఉంటారు. స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఇప్పుడు గ్రామంలో ఓ చర్చ నడుస్తుంది. మన నేతలు ఇంతకు మన గ్రామంలోనే ఉంటున్నారా సిటీకి విలేజ్ కి అప్ అండ్ డౌన్ చేస్తున్నారా అనేది ప్రస్తుతం చర్చనీయా అంశంగా మారి. అయితే గ్రామానికి చెందిన మాజీ సర్పంచి నామని జగన్నాథం మాత్రం స్థానికంగా ఉంటున్నారనేది ప్రముఖంగా వినబడుతోంది . వచ్చే ఎన్నికల్లోనూ ఆయన బరిలో నిలవాలనుకుంటున్నారు. అయితే స్థానిక సమరంలో చాలామంది నాయకులు పోటా పోటీగా బరిలో ఉంటారు. అయితే ప్రజలు స్థానికత అనేది ఎంత మేరా ప్రాధాన్యత ఇస్తారు అనేది ప్రశ్నార్ధకం?. అయితే చాలా వరకు ప్రజలు తమ నాయకుడు లోకల్ గా ఉన్నాడా సిటీలో ఉన్నాడా అని కాకుండా ఆపద సాపద అంటే వచ్చి ఆదుకుంటున్నారా అనేది ప్రాధాన్యత ఇస్తారు అనటంలో సందేహం లేదు. ఎక్కడ ఉంటే ఏంది కావలసింది పని అనే వారు కూడా ఉన్నారు. స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ వెలువడితే అందరు కూడా గ్రామంలోకి %ఝుఎష్ట్రఱ% విడిది చేస్తారు. ఇక్కడ ఎన్నికలు ఓ పండగ వాతావరణం లో జరుగుతాయి. ఎన్నికల ముగిసాక జాతర ముగిసినట్లుగానే అందరూ ఎవరి పనులకు వారు వెళ్ళిపోతారు.

# సాయుధ పోరాట చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలి

- ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం
- సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే.....
- సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి

**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 16(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చి విద్యార్థి యువకులకు అందించాలని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి అన్నారు మంగళవారం సంనారాయణపూర్ లో ఈ నెల 11 నుంచి 17 వరకు నిర్వహిస్తున్న తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవంలో భాగంగా నారాయణపురం మండల కేంద్రంలో బొమ్మగాని ధర్మ బిక్షం, దొడ్డి కొమరయ్య విగ్రహాలకు, మండల కేంద్రానికి చెందిన ఎడ్ల ఆశాలు స్మారక స్థూపం దగ్గర పార్టీ నాయకులతో కలిసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాం రాజును తెలంగాణ ప్రాంతం నుండి తరిమికొట్టి ప్రజలకు స్వేచ్ఛ స్వాతంత్రాలను అందించిన చరిత్రను బిజెపి పార్టీ వక్రీకరించి హిందూ ముస్లింల మధ్య జరిగిన యుద్ధంలా భావించి సమాజంలో హిందూ ముస్లింల మధ్య గొడవలు సృష్టించి రాజకీయ లబ్ధి పొందడానికి ప్రయత్నం చేస్తుందని దీనిని యువకులు విద్యార్థులు మేధావులు ప్రతిఘటించాలని వారు పిలుపునిచ్చారు సాయుధ పోరాటంలో సామాన్య మానవులను సమరంలో నడిపించిన ఘన చరిత్ర ఈ పోరాటానికి మట్టికి ఉన్నదని దాని వారసత్వంగానే మలిదశ తెలంగాణ పోరాటం ప్రారంభమై ఆఖరికి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవడం జరిగిందని వారు తెలిపారు రాచకొండ ప్రాంతంలో గెరిల్లా దళాలకు అండగా నిలబడి గుత్తా సీతారాం రెడ్డి, రాజ బహుదూర్ గౌడ్, బొమ్మగాని ధర్మభిక్షం,కృష్ణమూర్తి లాంటి వాళ్లను ఈ ప్రాంతంలో పట్టుకొని చిత్రహింసలకు గురిచేసి గుత్తా సీతారాంరెడ్డిని కృష్ణమూర్తిలను కాల్చి చంపడం జరిగిందని వారు గుర్తు చేశారు మహనీయులు చనిపోయిన ఈ గడ్డ లో సాయుధ పోరాట అమరవీరుల స్మృతి వనాన్ని ఏర్పాటు



చేసి అదేవిధంగా నేటి యువతీ యువకులకు విద్యార్థులకు ఆ యొక్క చరిత్రను తెలియజేయవలసిన అవసరం ప్రభుత్వాలపై ఉందని వారు ప్రభుత్వాన్ని కోరారు అదేవిధంగా ట్యాంక్ బండ్ పై మహనీయుల విగ్రహాలను పెట్టాలని ప్రభుత్వమే అధికారికంగా తెలంగాణ విలీన దినంగా నిర్వహించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య, కే శ్రీనివాస్, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, జిల్లా సమితి సభ్యులు చిలువేరు అంజయ్య,కలకొండ సంజీవ, మాజీ సర్పంచ్ దేశిడి నరేందర్ రెడ్డి,మండల కార్యవర్గ సభ్యులు వీరమల్ల యాదయ్య, సుర్వి నరసింహ, పల్లె మల్లారెడ్డి, మంచాల జంగయ్య, మంచాల సైదులు, గుండు నరసింహ,పందుల యాదగిరి,ఎర్రోళ్ల లింగస్వామి, సింగపంగ రమేష్,మొగుదాల సత్తయ్య, బైకని రాజు, కొండూరు స్వామి,పల్లె రాములు, కర్నాటి మారయ్య, ఎడ్ల ఆశాలు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బివిఆర్ఐటి లో జాతీయ స్థాయి 24 గంటల "డిమక్స్ 2.0" హ్యాకథాన్

**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 16:** నర్సాపూర్‌లోని బి.వి. రాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి చెందిన సి ఎస్ బి ఎస్ విభాగం జాతీయ స్థాయి 24 గంటల "డిమక్స్ 2.0" హ్యాకథాన్‌ను విజయవంతంగా ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి టి సి ఎస్ కన్సల్టెంట్, డెలివరీ లైఫ్ సైన్సెస్ హెడ్, దిబికర్ పాణిగ్రాహి మరియు చెన్నైలోని ఇంటెకై డిజిటల్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎ. మహదేవన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన 132 విద్యార్థుల బృందాలను ఉద్దేశించి ప్రసంగించారు. వాస్తవ ప్రపంచ సమస్యలకు వినూత్న సాంకేతిక పరిష్కారాలను రూపొందించమని వారిని ప్రోత్సహించారు. ఈ "డిమక్స్ 2.0" హ్యాకథాన్‌లో పాల్గొనేవారు స్మార్ట్ వ్యవసాయం, ఆరోగ్య సంరక్షణ మరియు స్మార్ట్ విద్యలోని ముఖ్యమైన సమస్యలపై దృష్టి సారించారు. విద్యార్థులు సహకరించడానికి, ఆలోచనాత్మకంగా మరియు వారి సాంకేతిక జ్ఞానాన్ని వర్తింపజేయడానికి ఒక వేదికను అందించడం ద్వారా, విద్యా అభ్యాసం మరియు ఆచరణాత్మక పరిశ్రమ అవసరాల మధ్య అంతరాన్ని తగ్గించడం ఈ కార్యక్రమం లక్ష్యం. "డిమక్స్ 2.0" యొక్క ప్రాముఖ్యత ఆవిష్కరణ మరియు సమస్య పరిష్కారానికి ఉత్ప్రేరకంగా దాని పాత్రలో ఉంది. ఇది విద్యార్థులు ఆచరణాత్మక అనుభవాలలో పాల్గొనడానికి, విమర్శనాత్మక ఆలోచనా నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి మరియు బహుళ విభాగ బృందాలలో పనిచేయడానికి అధికారం ఇస్తుంది. హ్యాకథాన్ సమయంలో ప్రతిపాదించబడిన పరిష్కారాలు సామాజిక సవాళ్లను పరిష్కరించడానికి మరియు స్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహించే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి, ముఖ్యంగా జీవన నాణ్యతను ప్రత్యక్షంగా ప్రభావితం చేసే రంగాలలో. కళాశాల డైరెక్టర్ డాక్టర్ కె. లక్ష్మి ప్రసాద్, ఐటీ విభాగ అధిపతి దశరథ రామయ్య, మరియు సి ఎస్ బి ఎస్ విభాగ అధిపతి మరియు హ్యాకథాన్ కన్వీనర్ డాక్టర్ భీమ, "డిమక్స్ 2.0" యొక్క ప్రాముఖ్యతను వివరించారు. మరియు విద్యార్థులు చురుకుగా పాల్గొనేలా ప్రేరేపించారు. ఎస్ బి




ఎస్ విభాగ అధ్యాపక సభ్యులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడంలో కీలక పాత్ర పోషించారు. వాహిని ఇతరులతో సహా విద్యార్థులు దాని విజయంలో కీలక పాత్ర పోషించారు. ఈ సందర్భంగా, కళాశాల యాజమాన్యం, డైరెక్టర్ డాక్టర్ లక్ష్మీ ప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ దూబే, మేనేజర్ బాపి రాజు, అశోక్ రెడ్డి మరియు మొత్తం సిబ్బంది మద్దతు మరియు సహకారానికి డాక్టర్ భీమా కృతజ్ఞతలు తెలిపారు. "డిమక్స్ 2.0" సాంకేతిక పురోగతికి వేదికను అందించడమే కాకుండా యువతలో నాయకత్వం, సృజనాత్మకత మరియు సహకార స్ఫూర్తిని పెంపొందిస్తుంది.





# కేశవరెడ్డికి గణ సన్మానం

**పెద్దపెల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 16:** ప్రగతి విద్యా సంస్థల అధినేత మరియు జిల్లా ట్రస్మ అధ్యక్షులు అబ్బ కేశవరెడ్డి కి ఘన సన్మానం ఉపాధ్యాయ దినోత్సవం పురస్క%స్త్రజ%రించుకొని ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నుకోబడినటువంటి అబ్బ కేశవరెడ్డి ఘనంగా శాలువాతో కమాన్పూర్ మండల కేంద్రంలో గల ప్రైవేట్ పాఠశాల కంఫర్ట్ గ్రామర్ మరియు ఆపిల్ కిడ్స్ పాఠశాల యజమాన్యం ఆర్నకొండ వినయ్ కుమార్ మరియు చదువు వెంకట్ రెడ్డి ఘనముగా సత్కరించడం జరిగింది గత 30 సంవత్సరాల నుండి విద్యారంగానికి చేస్తున్న సేవ లను గుర్తించి పెద్దపెల్లి జిల్లా కలెక్టర శ్రీ హర్ష మరియు జిల్లా విద్యాధికారి మాధవి కి కృతజ్ఞతలు తెలియజేస్తూ కేశవ రెడ్డి విద్య రంగానికి మరిన్ని సేవలు అందించాలని కమాన్పూర్ మండల్ ప్రైవేట్ పాఠశా కంఫర్ట్ గ్రామర్ స్కూల్ మరియు ఆపిల్ కిడ్స్ పాఠశాల యజమాన్యం మరియు ఉపాధ్యాయ బృందం వారికి కృతజ్ఞతలు తెలియపరిచారు

# ద్విచక్ర వాహనం అదుపు తప్పి యువకుడి దుర్మరణం

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** ద్విచక్ర వాహనం అదుపు తప్పి రోడ్డు డివైడర్ను ఢీకొట్టడంతో 21 సంవత్సరాల యువకుడు మృతి చెందగా మరొక యువకుడు గాయాల పాలైన ఘటన మీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మీర్పేట్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శంకర్ కుమార్ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం ప్రశాంతి హిల్స్లో నివాసం ఉండే అక్షిత్ రెడ్డి వయస్సు 21, అల్మాస్గూడ కు చెందిన రాజారాం వయస్సు 21 టీఎస్ 07%వా%0229 నెంబర్ గల రాయల్ ఎన్ఫీల్డ్ పై వెళ్తున్న అక్షిత్ రెడ్డి, రాజారాం అల్మాస్గూడ కమాన్ వద్ద వాహనం అదుపు తప్పి డివైడర్ను ఢీకొనడంతో గాయాల పాలైన వారిని డిఆర్డిఓ హాస్పిటల్ కి తరలించగా అక్షిత్ రెడ్డి అనే యువకుడు మృతి చెందాడని డాక్టర్ ధృవీకరించగా శవపరీక్ష అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు.



# హత్నూర పోలీసు స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పి పరితోష్ పంకజ్

- పోలీసు స్టేషన్ ఆవరణ పరిశుభ్రత, రికార్డ్స్ మెంటేనేన్స్ పరిశీలన
- స్టేషన్ అధికారి, సిబ్బంది పని తీరు బాగుంది జిల్లా ఎస్పి పరితోష్ పంకజ్

**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 16:** వార్షిక తనిఖీలలో భాగంగా సోమవారం నాడు హత్నూర పోలీసు స్టేషన్ ను జిల్లా ఎస్పి పరితోష్ పంకజ్ ఐపిఎస్ సందర్శించారు. హత్నూర పోలీసు గౌరవ వందనం స్వీకరించి, డిఎస్పీ తో కలిసి స్టేషన్ ఆవరణలో మొక్కలను నాటారు. అనంతరం స్టేషన్ ఆవరణ పరిశుభ్రత, సిబ్బంది బ్యారక్స్, స్టేషన్ రికార్డులను పరిశీలించారు. సిబ్బంది కిట్ ఆర్టికల్స్ తనిఖీ చేసి, వాటిని సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న స్వాధీనం చేసుకున్న కేసులో ఉన్న వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ రికార్డు లను తనఖి చేస్తూ ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తును చేయాలని సూచిస్తూ, స్టేషన్ కు వచ్చిన ప్రతి దరఖాస్తును ఆన్లైన్ లో నమోదు చేయాలని ఎస్.హెచ్.ఓ కు సూచించడం జరిగింది. విలేజ్ పోలీసు అధికారులు తమకు కేటాయించిన విలేజ్ పై పూర్తి అవగాహన ఉండాలని, గ్రామ పెద్దలతో యువతతో సత్:సంబంధాలను కలిగి ఉండాలని సూచించారు. స్టేషన్ పరిదిలో గల కేడి, సస్పెక్ట్, రౌడీ లను తరుచూ చెక్ చేస్తూ ఆన్లైన్లో నమోదు చేయాలని , అనుమానిత వ్యక్తులను పాపిలోన్ డివైస్ ను వినియోగించి, వేలిముద్రాలను చెక్ చేయాలని అన్నారు. ఆస్థి సంబంధిత నేరాలు జరుగుతున్న ప్రాంతాలను హాట్ స్పాట్స్ గా గుర్తించి, నిఘా కట్టుదిట్టం చేయాలని, నేరాల అదుపులో, జరిగిన నేరాలను ఛేదించడంలో ఉపయోగపడే సిసి కెమెరాల ఏర్పాటు కృషి చేయాలని సూచించడం జరిగిందని అన్నారు. స్టేషన్ రికార్డులైన పార్ట్ 1 -5 పెండింగ్ లేకుండా చూడాలని, పెండింగ్ కేసులపై సమీక్ష నిర్వహించి, లాంగ్ పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. సైబర్ నేరాల నివారణకు వివిధ స్కూల్స్ కళాశాలలు, పని ప్రదేశాలలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా ప్రతి రోజు వాహనాల తనిఖీ నిర్వహిస్తూ, అనుమానిత వాహనాలను అదుపులోకి తీసుకోవాలని అన్నారు. బ్లూ కోల్ట్స్ సిబ్బంది ప్రతి



పాయింట్ ను తనిఖీ చేయాలని, డైల్ -100 కాల్స్ కు త్వరితగతిన స్పందించాలని సూచించారు. ఆధునిక సాంకేతికతకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ అందుబాటులోనికి తీసుకువచ్చిన సీసీటీఎన్ఎస్ - 2.0, పిటిషన్ మేనేజ్మెంట్ సిస్టమ్, టీఎస్-కాప్, హెచ్ఆర్ఎంఎస్, ఈ-సాక్ష్య, టెక్ డాటం, ఐరాడ్ దర్పణ్, సీఈఐఆర్, సైబర్ క్రైమ్ నేరాల నియంత్రణ, సీడీఆర్, సిఇఐఆర్ పోర్టల్, పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్, బాడీ ఓన్ కెమెరాల వంటి అన్ని రకాల సాఫ్ట్వేర్ అప్లికేషన్లపై పూర్తి స్థాయిలో పట్టు సాధించి, నేరాల నియంత్రణలో కీలకంగా వ్యవహించాలని సిబ్బందికి ఆదేశించారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ.. విధి నిర్వాహణలో అంకిత భావంతో పని చేయాలని. ఎవరికీ కేటాయించిన విధులను వారు సక్రమంగా నిర్వహించాలని అన్నారు. డ్యూటీ పరంగా లేదా వ్యకిగతంగా ఎలాంటి సమస్య ఉన్న నేరుగా నన్ను కలవోచ్చని అన్నారు. పోలీస్ స్టేషన్, రికార్డుల మెయింటనెన్స్ బాగుందని ఎస్.హెచ్.ఓ శ్రీధర్ రెడ్డి మరియు సిబ్బందిని ఎస్పి ప్రత్యేకంగా అభినందించారు. ఈ తనిఖీ లలో ఎస్పి వెంబడి పటాన్ చెరు డియస్పి ప్రభాకర్, జిన్నారం సర్కిల్ ఇన్స్పెక్టర్ నయీం, సిసి విజయ్ పవార్ లు ఉన్నారు.

# అక్రమ భవనాలను సీజ్ చేసిన టౌన్ ప్లానింగ్ అధికారులు....

- అక్రమ నిర్మాణాల భవనాలు సీజ్




**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** శేరిలింగంపల్లి సర్కిల్ పరిధి లో నీ రెండు అనుమతులకు విరుద్ధంగా చేపట్టిన రెండు అక్రమ నిర్మాణాలను శేరిలింగంపల్లి సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు మంగళవారం సీజ్ చేశారు. సర్కిల్ పరిధిలోని శ్రీరామ్ నగర్ బీ, సీ బ్లాక్ లలో కొనసాగుతున్న సదరు అక్రమ నిర్మాణాలను డీసీ ప్రశాంతి ఆదేశాల మేరకు టౌన్ ప్లానింగ్ ఏసిపి వెంకట రమణ సిబ్బందితో కలిసి సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనుమతులకు విరుద్ధంగా చేపట్టే నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమతుల ప్రకారమే నిర్మాణాలు చేపట్టి టౌన్ ప్లానింగ్ అధికారులకు సహకరించాలన్నారు.

# తీవ్ర మనస్థాపానికి గురైన ఓ గృహిని ఆత్మహత్య



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 16 (క్రైమ్ మిర్రర్) :** తన తల్లి మందలించిందని తీవ్ర మనస్తాపని గురైన ఓ గృహిని ఆత్మహత్య చేసుకున్న సంఘటన కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శ్రీకాకుళం కి చెందిన జానకిరామ్ భార్య తులసమ్మ బ్రతుకుతెరువు కోసం మూసాపేట్ లోని యాదవ బస్తీలో నివాసము ఉంటూ రోజువారి కూలిగా జీవనం సాగిస్తున్నారు. కాగా వీరి కూతురు రమ్య (18) సంవత్సరాలు మూడు నెలల క్రితం అశోక్ అనే వ్యక్తికి ఇచ్చి వివాహం చేశారు. అశోక్ జెసిపి డ్రైవర్గా విధులు నిర్వహిస్తున్నాడు. రమ్య ఎప్పుడు ఇంటిలో పని చేయకపోగా ఫోన్ చూస్తూ సోషల్ మీడియాలో యాక్టివ్గా ఉండేది. వివాహం అయిన తర్వాత కూడా ఇంటి పనులు చేయకుండా ఇలాంటి పనులు చేస్తున్నావని తల్లి రమ్యను మందలించింది. తీవ్ర మనస్థాపానికి గురైన రమ్య సోమవారం రాత్రి సుమారు 10 గంటల సమయంలో తన గదిలోకి వెళ్లి ఫ్యాన్ కొక్కానికి చీరతో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. తులసమ్మ రమ్య గది దగ్గరికి వెళ్లి తలుపులు కొట్టగా ఎంతకీ తీయకపోవడంతో పక్కన ఉన్న కిటికీలోంచి చూడగా రమ్య ఉరి వేసుకుని కనిపించింది. వెంటనే తన అల్లుడు అశోక్ కు సమాచారం అందించగా వెంటనే ఇంటికి వచ్చిన అశోక్ తలుపులను పగలగొట్టి దగ్గర్లో ఉన్న ఆసుపత్రికి తరలించగా అప్పటికే రమ్య చనిపోయినట్లు డాక్టర్లు తేల్చి చెప్పేశారు. తల్లి తులసమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేపడుతున్నారు.



# ఆర్థిక సహాయం అందజేత

**మునుగోడు క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** మునుగోడు మండల కేంద్రానికి చెందిన మెట్టు మారమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు.విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆరేళ్ల సైదులు కుటుంబసభ్యులను పరామర్శించి 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు..కుటుంబానికి అండగా ఉంటామన్నారు.

## ట్రాన్స్ పోర్ట్ కార్మికుల మహాసభలను విజయవంతం చేయండి.

**నూతనకల్(క్రైమ్ మిర్రర్):** ట్రాన్స్పోర్ట్ రంగంలో పనిచేస్తున్న ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని,ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం వలన ఉపాధి కోల్పోయిన ఆటో కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని సూర్యాపేట జిల్లా ఆల్ రోడ్ ట్రాన్స్పోర్ట్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్( సిఐటియు అనుబంధం )జిల్లా కార్యదర్శి యం రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నూతన్ కల్ మండల కేంద్రంలో ఈనెల 19న జరిగే సూర్యాపేట జిల్లా ఆల్ రోడ్ ట్రాన్స్ పోర్ట్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్" జిల్లా ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో రవాణా కార్మికులు వస్తువులను రవాణా చేయడంలో, ప్రజలను గ్రామాలనుండి మండల, పట్టణా లకు చెరవేయటం లో ఆటో రంగ కార్మికులు కీలకంగా వ్యవహరిస్తున్నారు. ప్రజలకు సర్వీసు చేస్తున్నారు. ఆటో కార్మికులకు రక్షణ కల్పించాల్సిన ప్రభుత్వాలు రకరకాల జరిమాలు విధిస్తూ కార్మికులను ఆర్థిక వేధింపులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కానీ వారికి ఎలాంటి భద్రత లేదు. కుటుంబాలకు భరోసా లేదు. ప్రభుత్వం నుండి ఎలాంటి సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదు. రోడ్డు ప్రమాదాల వలన కుటుంబాలు అనాధగా మారుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణానికి అనుమతించింది కానీ, స్వయం ఉపాధి పొందుతున్న ఆటో కార్మికుల ఉపాధిని దెబ్బతీసింది. ఆటో కార్మికులు ఈఎంఐలు కట్టలేక కుటుంబాల్ని సాధలేక ఆత్మహత్య చేసిన సందర్భాలు కూడా అనేకం ఉన్నాయి. ఎన్నికలకు ముందు ఆటో కార్మికులకు సంవత్సరానికి 12000 ఇస్తానన్న హామీలు కూడా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయలేదు. డీజిల్ పెట్రోల్ రేట్లు పెరిగాయి ఇన్సూరెన్స్ ప్రీమియం చార్జీలు కూడా పెరిగాయి కానీ ఆటో కార్మికుల ఆదాయాలు పడిపోయాయి ఈ నేపథ్యంలోనే కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను మార్చి లేబర్ కోడ్ తెచ్చి కార్మికులపై జరిమానాలు, శిక్షలు పెంచితే రోడ్డు ప్రమాదాలు అరికట్టలేరని అన్నారు కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసిస్తూ ఐక్య ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు పంతం వెంకన్న, స్థానిక ఆటో యూనియన్ నాయకులు ఎ. యల్లయ్య,బి. నాగయ్య, యం. సైదులు, గణేష్, వీరయ్య నాయక్,గుగులోతు తులస్య,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# మేధా స్కూల్ లో ఆల్ఫా జోల తయారీ, మొద్దు నిద్రలో రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు

- విద్యాబుద్ధులు నేర్పించాల్సిన పాఠశాలలలో మత్తు పదార్థాలను తయారు చేయడం ఏంటి...?
- సమాజం ఎటువైపు పోతుంది...?
- మేధా స్కూల్ యాజమాన్యాన్ని కఠినంగా శిక్షించాలి
- సీపీఎం జిల్లా కార్యదర్శి పి. సత్యం




**కూకట్ పల్లి, సెప్టెంబర్ 16 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం లోని బాలానగర్ మండలం ఓల్డ్ బోయిన్పల్లి లోని మేధా స్కూల్ లో నే ఆల్ఫా జోలం మత్తు పదార్థం తయారు చేయడం దానిని నిరసిస్తూ సిపిఎం పార్టీ బాలానగర్ మండల కమిటీ ఆధ్వర్యంలో స్కూల్ ముందు మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి సిపిఎం జిల్లా కార్యదర్శి పి.సత్యం పాల్గొని ఆయన మాట్లాడుతూ స్కూల్లో మత్తు పదార్థాలు తయారు చేయడం అనేది చాలా బాధాకరమని విద్యాబుద్ధులు నేర్పించాల్సిన పాఠశాలలో, మత్తు పదార్థాలు తయారు చేస్తూ మత్తు పదార్థాలకు నిలయంగా మారిన ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలను చూస్తుంటే ఈ సమాజం ఎటువైపు పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మేధా స్కూల్ యాజమాన్యాన్ని కఠినంగా శిక్షించాలని, స్కూల్లో చదువుతున్న విద్యార్థులు 63 మంది ని ఆ పిల్లల తల్లిదండ్రులు ఎంచుకున్న ప్రైవేటు స్కూళ్లలో ఈ సంవత్సరం నష్టం పోకుండా చదివించే పూర్తి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం, యాజమాన్యం దే పూర్తి బాధ్యత అని ఆ విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ సంబంధించిన అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా తేటతెల్లమైతుందని అన్నారు. కమర్షియల్ పనులు జరుగుతున్న బిల్డింగ్ లో స్కూలు నడిపించుకోవాలని పర్మిషన్ ఇవ్వడం దేనికి సంకేతం అని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా 63 మంది పిల్లల తల్లిదండ్రులు మనోవేదనకు గురవుతున్నారని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ప్రైవేటు స్కూల్ యాజమాన్యాలపై రెగ్యులర్గా తనిఖీలు చేయాలని పర్మిషన్ ఇచ్చే ముందు అన్ని విధాల సౌకర్యవంతమైన స్థలాల్లో మాత్రమే పర్మిషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటనలకు పరిమితం అవుతూ గంజాయి, రహిత డ్రగ్ రహిత రాష్ట్రంగా చేస్తామనడం కాదు, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా సీరియస్ గా గ్రేటర్ హైదరాబాద్ ని జల్లెడ పట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ కల్తీలకి అడ్డాగా మారిపోయిందని రాష్ట్ర ప్రభుత్వం జోష్యం చూస్తుంది అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర విడి సీరియస్ గా డ్రగ్స్ రహిత రాష్ట్రంగా కృషి చేయాలని అన్నారు. ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్, మేడ్చల్ జిల్లా కమిటీ సభ్యులు ఎం. శంకర్, మండల కమిటీ సభ్యులు వెంకట్ నర్సయ్య, శ్రీధర్, జగన్, వెంకట్, ధర్మారావు, రాము, ప్రభాకర్ రెడ్డి, నర్సింగ్, నాగభూషన్ తదితరులు పాల్గొన్నారు.

# పీజేఆర్ నగర్ లో డ్రైనేజీ సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు

- రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేదల సమస్యలను పట్టించుకోని స్థానిక కార్పొరేటర్
- డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా సంబంధిత అధికారులు చర్యలు వెంటనే చేపట్టాలి
- బిజెపి నాయకులు కుమార్ యాదవ్



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 16 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పీజేఆర్ నగర్ కాలనీ 133 బ్లాక్ దగ్గర డ్రైనేజీ వాసనతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు, బిజెపి నాయకుల దృష్టికి తీసుకొస్తే పీజేఆర్ బిజెపి నాయకుడు ప్రకాష్ ఆధ్వర్యంలో స్థానిక బిజెపి నాయకులతో కలిసి బిజెపి యువమోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండ్ల మధ్య డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా ధ్వంసమై ఇండ్ల నుండి వచ్చే డ్రైనేజీ ఇండ్ల మధ్యనే నిలిచిపోవడం వలన దుర్గంధపు వాసనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నరని అన్నారు. స్థానిక కార్పొరేటర్ కబ్జాలతో కాలయాపన చేస్తూ ప్రజా సమస్యలను పట్టించుకోకుండా మోసం చేస్తున్నారని అన్నారు. కేవలం ఆర్థికంగా బలంగా ఉన్నటువంటి కాలనీలలో మాత్రమే ప్రజాప్రతినిధులు పనిచేస్తున్నారే తప్ప నిరుపేదలు, సామాన్య ప్రజలు, రెక్కాడితే డొక్కాడని కుటుంబాలు జీవనం సాగిస్తున్న కాలనీలలో చిన్నచూపు చూస్తూ సమస్యలను గాలికి వదిలేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా వెంటనే సంబంధిత డిపార్ట్మెంట్ అధికారులు స్పందించి ఈ డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని అన్నారు. పరిష్కారం చేయకపోతే ఆందోళన కార్యక్రమాలు తీవ్రతరం చేస్తామని ప్రభుత్వాధికారులను, ప్రజాప్రతినిధులను హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు నరేందర్ రెడ్డి, కేశవరావు, బిజెపి నాయకులు రామరాజు, నర్సింగ్ యాదవ్, సురేష్, జ్యోతి, రాజు, యువత, కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మునుగోడులో డిపిఓ ఆకస్మిక పర్యటన





**మునుగోడు క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** మునుగోడు మండల కేంద్రంలో డిపిఓ వెంకటయ్య ఆకస్మికంగా పర్యటించారు.ఎస్సీ బాలుర వసతి గృహంలో విద్యార్థులను మెనూ అడిగి తెలుసుకున్నారు .గ్రామ పంచాయతీ కార్యాలయం మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో పలు రికార్డులను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు.పలు సూచనలు ఇచ్చారు వీధుల పట్ల నిర్లక్ష్యం వహించొద్దన్నారు...ఎంపిడిఓ యుగంధర్ రెడ్డి, ఎంపిఓ ఎండి పర్వేజ్,ఎస్సీ హాస్టల్ వార్డన్ ఏం వెంకన్న ,పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యని నీరు కారుస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

- అందరికీ విద్య కొరకు ఉద్యమాలను మరింత ఉధృతం చేయాలి.
- నున్న అప్పారావు పి.డి.ఎస్.యూ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు.

**భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 16 :** కొత్తగూడెం పట్టణంలో నిర్వహిస్తున్న ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యూ) జిల్లా 3వ మహాసభ సందర్భంగా మంగళవారం పట్టణంలోని రైల్వే స్టేషన్ నుండి ఉర్దూఘర్ ఫంక్షన్ హాల్ వరకు విద్యార్థులు భారీ ప్రదర్శన నిర్వహించి హాల్ నందు బహిరంగ సభను నిర్వహించారు. ఈ సభలో రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు నున్న అప్పారావు పాల్గొని మాట్లాడుతూ ఐదు దశాబ్దాలను పూర్తి చేసుకున్న ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యూ) ఉమ్మడి తెలుగు నేలపై చరిత్రలో నిలిచిపోయే విధంగా విద్యార్థుల పక్షాన నిలుస్తూ అసామాన్య త్యాగాలతో రాజీలేని పోరాటాలను నిర్వహించిందని, కా..జార్జిరెడ్డి మొదలు ఎందరో విద్యార్థులు తమ నిండు ప్రాణాలు తృణప్రాయం అర్పించి విద్యార్థి ఉద్యమానికి ఎంతో ఊతమిచ్చారని విద్యార్థి అమరవీరుల ఆశయ సాధనకై విద్యార్థులు మరింత ఉధృతమైన ఉద్యమాలను నిర్వహించాలని, అందరికీ ఉచితంగా, సమాన విద్యను అందించాల్సిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను వ్యాపార సరుకుగా మార్చిన కార్పొరేట్ శక్తులకు అండగా నిలుస్తున్నాయి. ఉన్నాయి పేద విద్యార్థికి విద్య అందని ద్రాక్షగా మారింది. విద్యారంగాన్ని తమకు అనుగుణంగా మలుచుకుంటూ బూర్జువా పాలకవర్గాలు సమాజంలో విద్య యొక్క అసలు లక్ష్యాన్ని నుండి తప్పిస్తున్నారు. దేశ అభివృద్ధి పట్ల, ప్రజల పరిస్థితుల పట్ల ఎలాంటి చిత్తశుద్ధి లేని పాలకులు సామ్రాజ్యవాద విష సంస్కృతిని పెంచి పోషిస్తూ విద్యార్థులను, యువతను పెడదోరనలు పట్టేలా చేస్తున్నారు. విద్యార్థులను ప్రశ్నించే తత్వం నుండి తప్పిస్తూ నేటి




విద్యార్థి శక్తిని నిర్వీర్యం చేస్తున్నారు. ఇలాంటి తరుణంలో ప్రగతిశీల విద్యార్థి ఉద్యమాలు మరింత ముందుకు రావాలని నూతన ప్రజాస్వామిక విలువల కోసం, శాస్త్రీయ విద్యా సాధనకై, విద్యార్థి అమరవీరుల ఆశయ సాధనకై విద్యార్థి లోకం మరింత ఉధృతంగా ఉద్యమాలను నిర్వహించాలని వారు విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. ఈ సభలో పి.డి.ఎస్.యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ సాంబ, సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కొమరం సత్యనారాయణ, సహాయ కార్యదర్శి కందగట్ల సురేందర్, ఏ.ఐ.కే.ఎం.ఎస్ జిల్లా అధ్యక్షుడు ఉప్పరబోయిన రామ్మూర్తి, ప్రగతిశీల మహిళా సంఘం నాయకులు వీరమల్ల ఉమ, మల్లూరి సుగుణ, పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జే గణేష్ లు ప్రసంగించారు. పి.డి.ఎస్.యూ జిల్లా నాయకులు డి అరుణ్, పల్లవి, సందీప్, సంతోష్, రాజేష్, జీవన్, మౌనిక, భరత్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ అధికారుల సేవలు భేష్..



**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** శాంతిభద్రతలకు ఎలాంటి విగ్రహం కలగకుండా జిల్లాలో పోలీసు అధికారులు బాగా పనిచేస్తున్నారని చార్మినార్ జోన్ - 6 డిఐజీ తఫ్సీర్ ఇక్బాల్ అన్నారు. మంగళవారం వికారాబాద్ జిల్లా చెన్ గోముల్ పోలీస్ స్టేషన్ ను వికారాబాద్ ఎస్పీ,నారాయణ రెడ్డి, ఎఎస్పీ రాములు నాయక్, పరిగి డిఎస్పీ శ్రీనివాస్ కలిసి చార్మినార్ జోన్ - 6 డిఐజీ తఫ్సీర్ ఇక్బాల్ ఆకస్మిత తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పోలీస్ స్టేషన్ పరిసరాలను,రికార్డులను పరిశీలించారు. అనంతరం సిబ్బందితో మాట్లాడి సమస్యలు కేసులకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చార్మినార్ జోన్ - 6 డిఐజీ తఫ్సీర్ ఇక్బాల్ మాట్లాడుతూ గ్రామాలలో విలేజ్ పోలీస్ అధికారులను నియమించి ప్రజలతో మమేకమై సైబర్ క్రైమ్ గంజాయి,మాదక ద్రవ్యాల నియంత్రణ పై అవగాహన కల్పించడమే లక్ష్యంగా పెట్టుకోవాలని సూచించారు. గంజాయి రహిత జిల్లాగా మార్చడానికి ప్రజల సహకరించాలని కోరారు. ఎక్కడైనా గంజాయి ఉన్నట్లు అనుమానం వస్తే వెంటనే స్పెషల్ సెర్చ్,నార్కోటిక్స్ డాగ్స్ తో తనిఖీలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. చెన్ గోముల్ ఠాణాలో పెండింగ్ లో ఉన్న కేసులను త్వరగా పరిష్కరించాలని,కేసులలో కన్విక్షన్ రేట్లు పెంచాలని ఆదేశించారు. అదే విధంగా ప్రజలతో మర్యాదపూర్వకంగా స్నేహపూర్వకంగా వ్యవహరించి వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. ప్రతి ఫిర్యాదును సకాలంలో స్వీకరించి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. యువత భవిష్యత్తును నాశనం చేసే గంజాయి ఇతర మాదకద్రవ్యాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరు తమకు కేటాయించిన గ్రామాల్లో ప్రజలతో మమేకమై శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా చూడాలని,రౌడీల అనుమానితులపై ప్రత్యేకంగా పెట్టాలని అన్నారు. సిబ్బందికి ఏమైనా ఇబ్బందులు ఉంటే నేరుగా అధికారులను సంప్రదించవచ్చని ఉన్నతాధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పరిగిసిఐ శ్రీనివాస్ రెడ్డి,చెన్ గోముల్ ఎస్సై భరత్ కుమార్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. చార్మినార్ జోన్ - 6 డిఐజీ తఫ్సీర్ ఇక్బాల్ కు గౌరవ వందనం చేస్తున్న పోలీసులు 16 వక్మల్ 02 రికార్డులు తనిఖీ చేస్తున్న చార్మినార్ జోన్ - 6 డిఐజీ తఫ్సీర్ ఇక్బాల్

# కర్మన్ఘాట్ ఆలయ భూముల వివరాలు తెలపాలంటూ దరఖాస్తు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** కర్మన్ఘాట్ ఆలయానికి సంబంధించిన భూముల పూర్తి వివరాలు తెలపాలంటూ రాష్ట్రీయ హిందూ ధర్మ రక్షణ తరఫున తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆంజనేయులు దేవాదాయ ధర్మాదాయ సహాయ కమిషనర్ కు సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేయడం జరిగింది. రంగారెడ్డి జిల్లా సరూర్నగర్ మండలంలోని కర్మన్ఘాట్ హనుమాన్



దేవస్థానం ఉన్నటువంటి సర్వేనెంబర్, దేవస్థానం మొత్తం ఎన్ని ఎకరాల విస్తీర్ణంలో ఉన్న వివరాలతో పాటు దేవస్థానానికి ఉన్నటువంటి భూముల తో పాటు కోర్టు కేసుల్లో అలాగే ఎండోమెంట్ ట్రిబ్యునల్ నడిపిస్తున్న అటువంటి పూర్తి వివరాలు తెలపాలంటూ దేవాదాయ ధర్మాదాయ కమిషనర్ కి సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేశామని తెలిపిన రాష్ట్రీయ హిందూ ధర్మ రక్షణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆంజనేయులు.

# విద్యార్థులు చదువుతోపాటు కళలలో కూడా రాణించాలి..

- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 16 ద:** విద్యార్థులు చదువుతోపాటు కళలలో కూడా రాణించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్ అన్నారు. కొత్తగూడెంలోని జిల్లా విద్యా శిక్షణ కేంద్రంలో రెండు రోజులపాటు జరగనున్న జిల్లా స్థాయి కళా ఉత్సవం పోటీలను ప్రారంభించిన ఆయన




విద్యార్థులతో మాట్లాడుతూ చిన్నప్పుడు తనకు కూడా కళల పట్ల ఆసక్తి ఉండేదని, చిన్నతనంలో సంగీత ఉపాధ్యాయురాలు అంటే తనకు ఎంతో ఇష్టమని, కానీ వాటిపై పూర్తిస్థాయిలో దృష్టి సారించలేక పోయానని, కానీ నేటి విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుంటేనే భవిష్యత్తు ఆకర్షణీయంగా ఉంటుందని సూచించారు. పిల్లలందరూ తమకు నచ్చిన రంగాన్ని ఎంచుకోవడానికి దారి చూపించే ఒక మార్గమే ఇటువంటి పోటీలను పిల్లలకు ఉద్బోధించారు. జిల్లా విద్యాశాఖ అధికారి బి. నాగలక్ష్మి మాట్లాడుతూ పిల్లలందరూ ఉత్సాహంగా పాల్గొని తీపి జ్ఞాపకాలను తమతో తీసుకువెళ్లాలని సూచించారు. ఈ పోటీలలో సుమారు రెండు వందల మంది పిల్లలు 12 రకాలైన కళారూపాలను రెండు రోజులపాటు ప్రదర్శించనున్నారని, అందులో భాగంగా మొదటి రోజు శాస్త్రీయ నృత్యం, జానపద నృత్యం, థియేటర్ ఆర్ట్, విజువల్ ఆర్ట్స్ 2%ణ, 3ణ% అంశాలలో పోటీలు నిర్వహించనున్నామని, రెండవ రోజు గాత్ర సంగీతం, వాద్య సంగీతం, కథలు చెప్పటం అంశాలలో పోటీలను నిర్వహించనున్నామని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ. నాగరాజు శేఖర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్లు సతీష్ కుమార్, సైదులు, వివిధ పాఠశాల నుండి వచ్చేసిన విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులపై అధ్యయనం..

**లింగంపల్లిలో పర్యటించిన ఉత్తర ప్రదేశ్ బృందం..**

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** జాతీయస్థాయిలో పంచాయతీ అవార్డు దక్కించుకున్న వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలం లింగంపల్లి గ్రామపంచాయతీని మంగళవారం ఉత్తరప్రదేశ్ కి చెందిన ప్రజా ప్రతినిధుల,అధికారుల బృందం సందర్శించింది. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులు,సర్పంచుల పాలన విధానం,పంచాయతీ స్వశక్తితో ఏ విధంగా ఆర్థిక బలోపేతం అయింది,తదితర వాటిపై బృంద సభ్యులు అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా మండల ఎంపీడీవో అనురాధ వారికి గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులు,వివిధ అంశాలపై వివరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలే యాదయ్య పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వారికీ తెలిపారు.అనంతరం ఉత్తర ప్రదేశ్ బృంద సభ్యులకు ఎమ్మెల్యే కాలే యాదయ్య శాలువాలతో సత్కరించారు. ముందుగా ఉత్తరప్రదేశ్ బృంద సభ్యులకు గ్రామస్తులు బతుకమ్మ ఆట,పాటలతో స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో డిపిఓ జయసుధ, మండల ప్రత్యేక అధికారి రాజారత్నం,టీఎస్ ఐపార్డ్ అధికారి అనిల్ కుమార్, మండల వ్యవసాయ అధికారి జ్యోతి,ఎంపిఓ విజయ్ కుమార్,ఏపీఓ లక్ష్మీదేవి,ఎపిఎం బందయ్య,పంచాయతీ సెక్రెటరీ,మాజీ సర్పంచ్ నర్సిములు,ఎంపీటీసీ పరమేష్ చారి,ఈసీ జ్యోతి,టీఏలు,ఎఫ్ ఏలు, మహిళా సంఘాల సభ్యులు,ఉపాధి హామీ కూలీలు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## ఆపన్న సమయంలో అండగా ఉంటా

**సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాసిరెడ్డి సాంబశివరెడ్డి**

**క్రైమ్ మిర్రర్,మంగపేట:** కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కాపాడుకుంటూ ఆపన్న సమయంలో వారికి అండగా ఉంటామని సీనియర్ కాంగ్రెస్ నాయకులు జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ కమిటీ మెంబర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు. మంగళవారం అకినేపల్లి మల్లారం ఎస్టి కాలనీ గ్రామ నిరుపేద గిరిజన కుటుంబానికి చెందిన పరిషక రాజు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆక్సిజన్ అందక అవస్థలు పడుతున్న విషయాన్ని తెలుసుకున్న సాంబశివరెడ్డి రాష్ట్ర మంత్రి సీతక్క ఆదేశాల మేరకు స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిషిక రాజు ఇంటికి వెళ్లి బాధితుడిని పరామర్శించి ఆక్సిజన్ సిలిండర్ కొనుగోలు నిమిత్తం రూ.6000 నగదును ఆర్థిక సాయంగా అందజేశారు. మెరుగైన వైద్యం కోసం మంత్రి సీతక్క సహకారంతో బాధితుడిని వారి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని సాంబశివరెడ్డి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాసిరెడ్డి నాగిరెడ్డి ములుగు మార్కెట్ కమిటీ డైరెక్టర్ లక్కీ వెంకన్న, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు ధూళిపాల బాలకృష్ణ, నాయకులు కటుకూరు శేషయ్య,తొండపు సంజీవరెడ్డి,గ్రామ కఅధ్యక్షుడు షేక్ మైనుద్దీన్,చెట్టుపల్లి రాజు, రవి, స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయ వృత్తి చానా పవిత్రమైంది : ఎంపిడిఓ యుగంధర్ రెడ్డి

**ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం**

**విలువలతో కూడిన విద్యనందించాలి**

**విద్యాధికారి తలమల్ల మల్లేశం**

**మునుగోడు క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** తల్లిదండ్రుల తర్వాత విద్యార్థులకు గురువు ఒక దైవంతో సమానం అని ఎంపీడీవో యుగంధర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల విద్యాధికారి తలమల్ల మల్లేశం అధ్యక్షతన మండల ఉత్తమ ఉపాధ్యాయులను, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలను ఘనంగా సన్మానించారు..ఎంపిడిఓ యుగంధర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు.విలువలతో కూడిన విద్యను అందించినప్పుడు దేశంలో గొప్ప గొప్ప విద్యావేత్తలుగా సైంటిస్టులుగా దేశానికి ఉపయోగపడే పౌరులుగా ఉపయోగపడుతారని అన్నారు.నాటికి నేటికి సమాజంలో ఉపాధ్యాయ వృత్తి గౌరవ ప్రదమైనది అని అన్నారు..విద్యాధికారి తలమల్ల మల్లేశం మాట్లాడుతూ ఉపాధ్యాయులు విలువలతో కూడిన విద్యను అందించాలన్నారు..విద్యార్థులను బావి పౌరులుగా తీర్చిదిద్దే బృహత్తర బాధ్యత ఉపాధ్యాయుడిపై ఉంటుంది.ఉపాధ్యాయ వృత్తి దేశ నిర్మాణానికి మూలమన్నారు.ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎండి రఫీ, ఎండి హాసన్ హాలీ,ఎస్ నరేష్, పి కోటేశ్వరరావు, కే లింగమ్మ, సిహెచ్ మయూరి,జే ధనలక్ష్మి,ఎస్కే హాలిపాష,ఎం మురళి,జే ధనలక్ష్మి కే జ్యోతి,ఏ సత్యనారాయణ,సి రామకృష్ణ,ఎన్ యుగంధర్ రెడ్డి,ఏం మల్లేశం,వజ్రా షేక్,విశాలాక్షి, జే చంద్రమౌళి,బొజ్జ అంజయ్య, లు ఉన్నారు.విద్యార్థుల సంఖ్య పెంచిన పాఠశాల ప్రధానోపాధ్యాయులను సన్మానించారు. పిఆర్టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి భిక్షం గౌడ్,తిరందాసు సత్తయ్య, యూసఫ్ పాషా,మేకల అన్నపురెడ్డి, టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గేర నరసింహ,రాములు,పెరిక నరసింహ, టిపిటిఎఫ్ జిల్లా బాధ్యులు రత్నయ్య,ఏం నటరాజ్,ఏం వెంకట్ రెడ్డి,టి పి యు ఎస్ అధ్యక్ష కార్యదర్శులు మిరియాల మురళీ,పిండి వెంకట్ రెడ్డి,ఎస్సీ ఎస్టీ మండల అధ్యక్షులు సంకు లింగయ్య, కే సత్తిరెడ్డి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు..






# కొత్తగూడెం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం చేపట్టండి

**కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రాంమోహన్ నాయుడు కు మంత్రి తుమ్మల విజ్ఞప్తి**

**డిల్లీలో కలిసి గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ స్థాపనపై చొరవ తీసుకోవాలని రాంమోహన్ కు రాష్ట్ర ప్రభుత్వం తరపున విజ్ఞప్తి చేసిన మంత్రి తుమ్మల**

**భద్రాద్రి రామాలయం దర్శనానికి వచ్చే భక్తులకు సౌకర్యంగా ఎయిర్ పోర్ట్**

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం వద్ద గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం చేయాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రాంమోహన్ నాయుడు కు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. మంగళవారం నాడు డిల్లీలో రా%శీ%మోహన్ నాయుడు ను కలిసి గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం పై చర్చించారు. కొత్తగూడెం వద్ద గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రతిపాదన చేయగానే స్పందించి ఎయిర్ పోర్ట్ నిర్మాణం కోసం సివిల్ ఏవియేషన్ తరపున ఫీజు బులిటీ సర్వే చేసినందుకు రాంమోహన్ నాయుడు కు మంత్రి తుమ్మల కృతజ్ఞతలు తెలిపారు.లిఫీజుబులిటీ సర్వే లో ప్రతిపాదిత స్థలం ఎయిర్ పోర్ట్ నిర్మాణం కోసం అనువుగా లేనందున మరో స్థలం రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రతిపాదన చేశామని అక్కడ త్వరగా ఫీజుబులిటీ సర్వే చేసి, గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణంలో చొరవ తీసుకోవాలని కేంద్ర మంత్రి రా%శీ%మోహన్ నాయుడు కు మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దక్షిణ అయోధ్య గా ప్రసిద్ధి చెందిన భద్రాచలం రామాలయం దేశ వ్యాప్తంగానే కాదు ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రసిద్ధి చెందిందని తెలిపారు. జాతికి వెలుగులు అందించే సింగరేణి గనులు.. హెవీ వాటర్ ప్లాంట్..ఐటీసీ బీ. పీ.ఎల్ సంస్థలతో పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అరుదైన ఖనిజ నిక్షేపాలతో అటవీ ప్రాంతంతో ఎకో టూరిజం కు కేరాఫ్ గా నిలిచింది.దేశంలోనే తొలి ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ కొత్తగూడెం లో ఏర్పాటు చేశాం.గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం వల్ల పారిశ్రామికంగా విద్యా పరంగా టూరిజం పరంగా జిల్లా ఎంతో పురోగతి చెందే అవకాశం ఉందని, దేశ విదేశాల నుంచి భద్రాద్రి రామాలయం దర్శనానికి వచ్చే భక్తులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం లో చొరవ తీసుకోవాలని రాంమోహన్ నాయుడు కు మంత్రి తుమ్మల సవివరంగా తెలిపారు. గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణంలో చేపట్టాల్సిన పనులపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని మంత్రి తుమ్మల తెలిపారు. తెలుగు బిడ్డైన రాంమోహన్ నాయుడు చొరవతో కొత్తగూడెం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ కల సాకారం కానుందని మంత్రి తుమ్మల ఆశాభావం వ్యక్తం చేశారు. ఢిల్లీ పర్యటన లో భాగంగా కేంద్ర భారీ పారిశ్రామల,ఉక్కు మంత్రి హెచ్. డి కుమారస్వామి ని కలిసిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. బయ్యారం లో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు అంశాన్ని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకు వచ్చిన మంత్రి తుమ్మల. ఈ అంశంపై త్వరలోనే సమావేశం అవుదామని తెలిపిన కేంద్ర మంత్రి కుమార స్వామి.

